www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 21 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

**గుత్తేదారు నిర్లక్ష్యం రూ.10 కోట్ల అదనపు భారం**



2




# జోరుగా రేషన్‌బియ్యం దందా

- కరీంనగర్ సిపి ప్రత్యేక దృష్టి
- అయినా ఆగని అక్రమ రవాణా.?
- అక్రమ వ్యాపారానికి సహకరిస్తున్నది ఎవరు.?
- లక్షల రూపాయలు చేతులు మారుతున్న వైనం.?

**కరీంనగర్ ప్రత్యేక ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్):** హుజరాబాద్ నియోజకవర్గంలో రేషన్ బియ్యం అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తుంది. నియోజకవర్గంలోని పోలీసులు అడపాదడపా దాడులు నిర్వహించి బియ్యాన్ని పట్టుకున్నప్పటికీ అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు. చిన్న చిన్న గా వ్యాపారాలు చేస్తున్న వారిని మాత్రమే పట్టుకుంటున్న అధికారులు పెద్ద పెద్ద తిమింగిలాలను మాత్రం పట్టుకోవడం లేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట హుజురాబాద్ కమలాపూర్ వీణవంక మండలాలలో జోరుగా అక్రమ బియ్యం రవాణా జరుగుతున్నప్పటికీ చిన్నచిన్నగా వ్యాపారం చేస్తున్న వారిని పట్టుకుంటున్నారు తప్ప భారీ ఎత్తున రవాణా చేస్తున్న పెద్ద తలకాయలను సంబంధిత అధికారులు పట్టుకోవడం లేదని దీని వెనుక లక్షల రూపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం.? రేషన్ బియ్యాన్ని రక్షించాల్సిన అధికారులే అక్రమ దందా చేసే వారితో చేతులు కలిపి పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రాలకు పంపించడం లేక స్థానిక మిల్లులోనే రీసైక్లింగ్ చేసి అమ్మడం లాంటిది జరుగుతున్నాయని కరీంనగర్ సిపి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ అక్రమ వ్యాపారులు తమకు సహకరిస్తున్న అధికారుల అండదండతో తప్పించుకు తిరుగుతున్నారని స్థానికంగా చర్చ జరుగుతుంది. కరీంనగర్ సీపీ ప్రత్యేక దృష్టి సారించినప్పటికీ అక్రమ రేషన్ దందా రవాణా ఆగకపోవడానికి కారకులు మాత్రం దొరకడం లేదు. కరీంనగర్ సిపి తో పాటు పౌరసరఫరాల శాఖ అధికారులు కూడా అక్రమ రేషన్ దందాపై నిఘాను పెంచి బియ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుకుంటున్నారు. అంతేకాకుండా అక్రమ దందాకు సహకరిస్తున్న అధికారులపై కూడా నిఘా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం

# అందించాల్సిందే

**సిరిసిల్లలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించిన బండి సంజయ్**

**పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్న సంజయ్**



**కరీంనగర్, మర్చి 20(నినాదం న్యూస్):** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతాంగాన్ని పూర్తిగా ఆదుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. అందులో భాగంగా ఎకరాకు రూ.25 వేల చొప్పున తక్షణ సాయం అందించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పంటల బీమా పథకం, రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 లక్షల సాయం అందించాలని కోరారు. ఈరోజు మధ్యాహ్నం సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం సిరిసిల్ల నియోజకవర్గం పోతుగల్ గ్రామంలో పంట నష్టపోయిన పొలాలను పరిశీలించిన బండి సంజయ్ బాధిత రైతులతో మాట్లాడారు. పంట నష్టం వివరాలను తెలుసుకున్నారు. వారి బాధలను విన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే అకాల వానలతో రైతులు నష్టపోతూనే ఉన్నరు. గతంలో కురిసిన వర్షాలతో నా నియోజకవర్గంలో చాలాచోట్ల రైతులు పంట నష్టపోయారు. ఈసారి సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్లపల్లి, పొతుగల్, గంభీరావుపేట ప్రాంతాల రైతులు చాలా నష్టపోయారు. నాకు తెలిసి ప్రస్తుతం ఏ రైతు కూడా లాభం కోసం వ్యవసాయం చేసే పరిస్థితి లేదు. చేసిన అప్పులు తీర్చడం కోసమే వ్యవసాయం చేసే దుస్థితి ఏర్పడింది. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఏడ్చిన వ్యవసాయం బాగుపడ్డట్లు చరిత్రలో మిగతా2లో

# ధాన్యానికి మద్దతు ధర చెల్లించకుంటే మిల్లులను సీజ్ చేస్తాం

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**మిర్యాలగూడ, మార్చి 20, (నినాదం న్యూస్):** రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించకుండా,సకాలంలో దిగుమతి చేసుకోకుండా ఇబ్బందులకు గురి చేసే మిల్లులను సీజ్ చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు, వెంకటాద్రిపాలెం గ్రామాలలో నూతనంగా నిర్మించిన దేవాలయాలలో విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజర య్యేందుకు వస్తున్న ఆయన మార్గమధ్యంలో మహర్షి రైస్ మిల్ వద్ద రైతులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆగి వారి వద్దకు వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మిల్లర్లు సిండికేట్ అయి మద్దతు ధర ఇవ్వటం లేదని, సకాలంలో కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలపడంతో స్పందించిన మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అధికారులను పంపి పరిస్థితిని సమీక్షించాలని కోరారు.మహర్షి మిల్లును సీజ్ చేయాలంటూ ఆదేశించారు. గూడూరు సీతారామాంజనేయ స్వామి మిగతా2లో

## ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం అందించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి..)

లేదు ఈ విషయం అన్ని పార్టీలకు తెలుసు. అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తరువాత మరో మాట రాజకీయ పార్టీలకు అలవాటైపోయింది. గతంలో సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ చొప్పదండి నియోజకవర్గంలో పర్యటించి ఎకరాకు రూ.10 వేల సాయం వెంటనే విడుదల చేస్తున్నట్లు ప్రకటించిండు.. కానీ పైసా సాయం చేయలే. కేంద్రం ఫసల్ బీమా పథకం ప్రవేశపెడితే అమలు చేయకుండా అంతకంటే గొప్ప పథకం అమలు చేస్తానని పదేళ్లుగా మాటలు చెప్పిండే తప్ప ఇంతవరకు అమలు చేయలేదు. ఏ ఒక్క రైతుకు కూడా నయాపైసా సాయం చేసిన దాఖలాల్లేవు. కోపంతో రైతులు పంటలను తగలబెట్టుకున్నరు. ఇదే జిల్లాలో వడ్ల కుప్పలపై చనిపోయారు. అప్పు తెచ్చి పంట పెట్టుబడి పెడుతున్నరు. సాగు చేసి తీరా పంట చేతికొచ్చే సమయానికి పంట నష్టపోతున్నరు. చివరకు తెచ్చిన అప్పును తీర్చేందుకే మళ్లీ సాగు చేస్తున్నారు.. ఇంకా బాధాకరమేందంటే సాగు చేసుకుందామంటే సమయానికి నీళ్లియ్యరు. నీళ్లుంటే కరెంటు ఉండదు కరెంట్ ఉంటే పంట చేతికొచ్చే సమాయానికి అకాల వర్షాలతో పంట మునిగిపోతది పోనీ చేతికి పంట వచ్చినా తేమ పేరుతో వడ్ల కొనుగోళ్లలో రైతులను అన్యాయం చేస్తరు. మద్దతు ధర ఇయ్యరు.. కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఎందుకు ఆదుకోవడం లేదు? మీరు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు తక్షణ సాయం అందించాలి. రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేల చొప్పున సాయమందించాలి. కౌలు రైతులకు సైతం సాయం అందించాల్సిందే. రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి. పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలి. ఎన్నికల పేరుతో ఆపే ప్రయత్నం చేయొద్దు. ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకుని సాయం అందించా ల్సిందే. నాకు తెలిసి ఎన్నికల కమిషన్ అభ్యంతరం చెప్పదు. ఈ విషయంలో తమ పార్టీ రైతుల కోసం పూర్తిగా సహకరిస్తాం అన్నారు.

## ధాన్యానికి మద్దతు ధర చెల్లించకుంటే మిల్లులను సీజ్ చేస్తాం

(మొదటిపేజీ తరువాయి..)

ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తమది ప్రజా, రైతు ప్రభుత్వం అని, రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని తీవ్రస్వరంతో మిల్లర్లను హెచ్చరించారు. ఇప్పటికే అనేకసార్లు స్థానిక ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, జిల్లా స్థాయి అధికారులు సమావేశం నిర్వహించి మిల్లర్లను హెచ్చరించినప్పటికీ తీరు మార్చుకోవటం లేదని,ధాన్యం కొనుగోలులో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, గిట్టుబాటు ధర కల్పించడం లేదని ఇది పద్ధతి కాదని అన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో ఎన్నో కష్టాలు పడి పంట పండించిన రైతుకు మద్దతు ధర చెల్లించకపోతే సహించేది లేదన్నారు.మిల్లర్లను ప్రభుత్వం ఎన్నో రకాలుగా ఆదుకుంటుందని, సన్నబియ్యం ను ఇష్టారీతిగా ధరలు పెంచి అమ్ముకుంటున్నా చూసి చూడనట్లు వదిలేస్తున్నామని అన్నారు.మంత్రివర్గంలో సీనియర్ మంత్రిగా మిల్లర్లను హెచ్చరిస్తున్నానని,ఇప్పటికైనా మిల్లర్లు తమ తీరు మార్చుకోకపోతే మిల్లులను సీజ్ చేస్తామని, అవసరమైతే ప్రభుత్వమే మద్దతు చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. కాసుల కక్కుర్తిలో జగన్ దగ్గర మోకరిల్లి కృష్ణ, గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించి ప్రాజెక్టులు ఖాళీ చేసి దక్షిణ తెలంగాణను నాశనం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదే అన్నారు. అందుకే ప్రజలు బి ఆర్ఎస్ కు తగిన గుణపాఠం చెప్పారని ఎద్దేవా చేశారు. అయినా కొందరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు చౌకబారు వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. పంట నష్టం పై అధికారులతో అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్ముడబోయిన అర్జున్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గుత్తేదారు నిర్లక్ష్యం రూ.10 కోట్ల అదనపు భారం

- గడువులో పనులు పూర్తి గాక పెరిగిన నిర్మాణ వ్యయం
- అంచనాలు పెంచుతూ ప్రభుత్వానికి అధికారుల ప్రతిపాదనలు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 20( నినాదం న్యూస్):** గుత్తేదారు నిర్లక్ష్యానికి అధికారుల పట్టింపు లేని ధోరణి తోడైంది. ఫలితంగా నత్త నడక పనులు ఏ దున్నరేళ్లపాటు కొనసాగాయి. అయినా అసంపూర్తి పనులే మిగిలాయి. గడువు ఒప్పందాలను విస్మరించిన గుత్తేదారు తీరా పనులు పూర్తి చేయకుండా చేతులెత్తారు. ఎట్టకేలకు నిర్లక్ష్యపు మత్తు వీడిన ఆర్ అండ్ బి అధికారులు పాత కాంట్రాక్టర్ ను తొలగించారు. కొత్త రేట్ల ప్రకారం వంతెన నిర్మాణం పూర్తి చేయడానికి అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. గడువులోగా పనులు పూర్తికాని కారణంగా ఇప్పుడు ప్రభుత్వ ఖజానాపై రూ.10 కోట్ల అదనపు భారం పడింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఒడేడు వంతెన నిర్మాణంలో గుత్తేదారు నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీన వైఖరి పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలను అనుసంధానం చేసేందుకు చేపట్టిన వంతెన నిర్మాణం ఏడేళ్లు దాటిన పూర్తి కాకపోవడం గుత్తేదారు, అధికారుల నిర్వాకానికి పరాకాష్టగా నిలిచింది. దూర భారం తగ్గుతుందన్న ప్రజల ఆశలను నెరవేరకుండా చేసింది. ఓడేడు మానేరు పై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 47. 4 కోట్లు మంజూరు చేసింది. 2016 ఆగష్టు 4 న అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. సాయి కన్స్ట్రక్షన్ కు చెందిన గుత్తేదారు ఈ పనులను చేపట్టారు. నత్త నడకన పనులు కొనసాగడంతో గడువులు పెరిగాయే తప్ప వంతెన నిర్మాణం పూర్తి కాలేదు. అధికారులు కూడా చోద్యం చూస్తూ వచ్చారు. ఏడున్నర ఏళ్ళు గడిచినా వంతెన నిర్మాణం పూర్తిగాకపోవడం నత్తలే నవ్వే పరిస్థితి నెలకొంది.

**ఏడున్నర ఏళ్ళుగా ఎదురుచూపులే..**

వంతెన నిర్మాణం కోసం వరంగల్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలకు చెందిన వివిధ మండలాల ప్రజలు ఏడున్నరేళ్లులుగా ఎదురు చూస్తున్నారు. వంతెన నిర్మాణం పూర్తయితే దూర భారం తగ్గుతుందని ప్రజలు ఆశించినా గుత్తేదారు నిర్లక్ష్యం వల్ల అదేమీ జరగలేదు. మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లోని వివిధ మండలాల ప్రజలు పిల్లల చదువులు, వైద్యం, వ్యాపారం తదితర అవసరాల కోసం వరంగల్, హన్మకొండ ప్రాంతాలకు వెళ్లాలంటే భూపాలపల్లి జిల్లా మీదుగా ప్రయాణించాల్సి వస్తోంది. దీనివల్ల దూర భారం పెరిగి వ్యయ, ప్రయాసలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ప్రజలకు పోకల సౌకర్యం కోసం ఒడేదు వంతెన నిర్మాణం చేపట్టినా పనులకు నిర్లక్ష్యపు గ్రహణం పట్టుకుంది. పనులు ఎప్పుడు పూర్తవుతాయోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

**తాత్కాలిక రోడ్డుతో అక్రమంగా వసూళ్లు..**

ఒడేడు మానేరుపై ఏటా వేసవిలో తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మించి కొందరు రాకపోకలు సాగించే వాహనాలకు డబ్బులు వసూలు చేస్తూ దారి దోపిడి చేస్తున్నారు. అనుమతి లేకుండా ఈ అక్రమ దందా ఏటా కొనసాగుతోంది. దూరం తగ్గుతుందనే భావనతో వాహనదారులు తాత్కాలిక రోడ్డుపై రాకపోకలు సాగిస్తూ అడిగిన మేరకు చెల్లిస్తున్నారు.

**వంతెన నిర్మాణం పూర్తికి చర్యలు – ఆర్ అండ్ బి. డీఈఈ జఫర్**

కోడేడు వంతెన నిర్మాణం పూర్తికి అవసరమైన చర్యలు చేపట్టాం. పాత కాంట్రాక్టర్ తొలగించి నిర్మాణం పూర్తిగా అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. 2016లో వంతెన నిర్మాణం కోసం రూ.47.4 కోట్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకు రూ. 20 కోట్ల మేర పనులు జరిగాయి. ప్రస్తుత రేట్ల ప్రకారం అదనంగా రూ.10 కోట్లు నిర్మాణ వ్యయం పెరిగింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు అయితే టెండర్లు నిర్వహించి పనులు పూర్తి చేస్తాం.

## ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో వారి పేర్లను ముందే చూసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

**నల్గొండ బ్యూరో, మార్చి 20(నినాదం న్యూస్):** ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో వారి పేర్లను ముందే చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రం సైతం ఎక్కడుందో చూసుకోవాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.బుధవారం ఆమె నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని హాలియాలో ఏర్పాటు చేయనున్న పార్లమెంటు ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించారు. రిసెప్షన్ కేంద్రం మరియు పంపిణీ కేంద్రంలో సౌకర్యాలు, సీసీ కెమెరాల పనితీరు, విద్యుత్ సౌకర్యం, స్ట్రాంగ్ రూముల భద్రత వంటి వాటిని పరిశీలించి అక్కడున్న అధికారులతో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే ఓటు హక్కు ఉన్న వారు ఓటరు జాబితాలో వారి పేర్లను పోలింగ్ కేంద్రాన్ని ముందే చూసుకోవాలని అన్నారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ పులిమామిడి వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన ఎన్నికల స్టాటస్టిక్స్ సర్వేలెన్సు టీం (ఎస్ ఎస్ టి) చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి తనిఖీలు ఎలా నిర్వహిస్తున్నారని ? ఎస్ ఎస్ టి, పోలీసు చెక్ పోస్ట్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తనిఖీలు క్షుణ్ణంగా చేయాలని ,ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పెద్దవూర మండలం పోతూరు టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన ఎస్ఎస్ టి చెక్ పోస్ట్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాకుండా, రికార్డులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇతర అధికారులు ఉన్నారు.




## త్రినిటీ విద్యాసంస్థలలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



**చౌటుప్పల్ మార్చి 20(నినాదం న్యూస్):** త్రినిటీ విద్యాసంస్థలలో ప్రపంచ పిచ్చుక (స్పారో) లా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే విద్యార్థినీ విద్యార్థులకు పిచ్చుకలపై అవగాహన సదస్సు నిర్వహించి ఏ విధమైన ఆహారం, నీరు అందించవలెనో త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల గారు వివరిస్తూ ప్రత్యేకంగా ఎండాకాలం నందు నీరు అందక అల్లాడుతున్న పక్షులకు మన ఇండ్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు ఉంచి పిచ్చుకలకు అనుకూలమైన స్థలంలో ప్రతిరోజు ఉంచాలని వాటి సంతతి నశించకుండా పెంచాలని తల్లిదండ్రులకు, ఇంటి ప్రక్కన ఉన్న ఇండ్లలో కూడా ఈ విధంగా ఆచరించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె వి బిక్షపతిరావు గారు, సమన్వయకర్తలు ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కాగజ్నగర్ ఎస్పియం జేకే పేపర్ మిల్లు యజమాన్యం తీరును ఖండిస్తున్నాం

● ప్రజా సంఘాల ఐక్యవేదిక

**సిర్పూర్, మార్చి 20(నినాదం న్యూస్):** కాగజ్నగర్ ఎస్ పి ఎం పేపర్ మిల్లు యజమాన్యం తీరును ఖండిస్తున్నామని ప్రజా సంఘాల ఐక్యవేదిక సభ్యులు తెలిపారు. ఈ విషయంలో వారు మున్సిపల్ కమిషనర్ కు ఒక విన్నపం అందజేశారు. కాగజ్ నగర్ పేపర్ మిల్లు ఏర్పడినప్పటి నుండి పట్టణప్రజలు నడిచే దారులను అక్రమంగా మూసివేసిన ఎస్పీఎం జెకె పేపర్ మిల్ అక్రమ నిర్మాణాలను తొలగించిన మున్సిపల్ కమిషనర్, చైర్ పర్సన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్లను ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు బుధవారం వారి ఛాంబర్ లో కలిసి అభినందన పత్రం అందజేసి మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రజల సౌకర్యార్థం చేసే ప్రతి అభివృద్ధి పనికి తమ మద్దతు ఉంటుందని తెలియజేశారు. కాగజ్నగర్ పట్టణ మాస్టర్ ప్లాన్ ప్రకారం మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసి, అక్రమ నిర్మాణాలను తొలగించటంతో జీర్ణించుకోలేని ఎస్ పి యం జె కే పేపర్ మిల్లు యజమాన్యం కవ్వింపు చర్యలకు పూనుకొని మున్సిపల్ కమిషనర్, కౌన్సిల్ సభ్యుల పైననే అక్రమ కేసులు బనాయించుటకు పోలీస్



స్టేషన్లో దరఖాస్తు చేయడం దుర్మార్గమైన చర్యగా ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుండి వెయ్యి కోట్ల రాయితీలను పొంది 2018 ఫ్యాక్టరీ ప్రారంభం నుండే జెకె పేపర్ మిల్లు యాజమాన్యం భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలు నడిచే రహదారులను మూసి పట్టణ ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు కలగజేస్తుందన్నారు. వాకింగ్ చేసే గ్రౌండ్ లోపలికి అనుమతించకుండా గేట్లు బిగించారని, చిన్నపిల్లల పార్కును కూడా మూసివేసే దుర్మార్గానికి ఒడిగట్టారన్నారు. కార్మికుల క్లబ్ ను పేపర్ గోదాముగా చేసి కార్మికుల వెల్ఫేర్ లేకుండా చేశారని, ఇప్పటివరకు కనీసం మిల్లులో క్యాంటీన్ సౌకర్యం కూడా కల్పించలేదన్నారు. మిల్లు ప్రారంభమై ఆరు సంవత్సరాలు కావస్తున్న 190 మందికి పైగా పర్మినెంట్ కార్మికులను ఉద్యోగాలలో తీసుకోకుండా గేటు బయటనే ఉంచారన్నారు. పాత కాంట్రాక్ట్ కార్మికులు 1000 మంది పైగా గేటు బయటనే ఉన్నారని, స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా బయటి రాష్ట్రాల కార్మికులను ఉద్యోగాలలో నియమించి లోకల్ గా ఉన్న కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. విపరీతంగా వెలుబడుతున్న కాలుష్య నివారణకు కూడా ఎలాంటి చర్యలు తీసుకోకుండా పట్టణ ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్నారన్నారు. ఎస్ పి ఎం జె కె పేపర్ మిల్లు యాజమాన్యం మూసివేసిన దారులను మళ్ళీ తెరుచుటకు కుట్రలు, కుతంత్రాలు చేయటం మానుకొనని ఎడల పట్టణ ప్రజల ఆందోళనకు,కోపాగ్నికి గురికావాల్సి వస్తుందని ప్రజా సంఘాల ఐక్యవేదిక ద్వారా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు జయదేవ్, ఉపాధ్యక్షులు గొల్లపెల్లి నాగేశ్వరరావు, బి నర్సయ్య, తాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి అంబాల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి ఆధ్యాత్మిక చింతన ఉండాలి

● మంత్రి కోమటిరెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 20, (నినాదం న్యూస్):** ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం, వెంకటాద్రిపాలెం లో నిర్మించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయా లలో విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు.ముందుగా గూడూరు చేరుకున్న ఆయన సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట అనంతరం తొలి దర్శనం చేసుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వెంకటాద్రిపాలెంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషికి ఏ కష్టం వచ్చినా భగవంతుని ధ్యానిస్తామని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కచ్చితంగా కలిగి ఉండాలని అన్నారు ఆయా గ్రామాలలో గ్రామస్తులు సొంతంగా నిధులు కూడేసి దేవాలయాలను



నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. ఆ భగవంతుని కరుణాకటాక్ష వీక్షణాలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడ బోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఆస్తిపన్ను వసూలుకు మునిసిపల్ కమీషనర్

**మిర్యాలగూడ, మార్చి 20:(నినాదం న్యూస్ )** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను వసూలుకు మునిసిపల్ కమీషనర్ ఎండి.యూసుఫ్ ప్రత్యక్షంగా రంగంలో దిగారు. బుధవారం పట్టణంలోని పది మంది భారీగా బకాయిలున్న, వారి సంస్థలు, ప్రభుత్వ



కార్యాలయాలకు బకాయిలు చెల్లించాలని, మార్చి 31వరకు ఉన్న ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ పొందాలని కోరారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, ఈదులగూడ పెట్రోల్ బంకు, రాంచంద్రగుడలోని మినా ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి బకాయిలు చెల్లించాలని కోరగా యాజమాన్యం ఒకటి, రెండు రోజుల్లో చెల్లిస్తామని గడువు కోరడంతో చెల్లించకుంటే జప్తు చేస్తామని హెచ్చరించామని కమీషనర్ తెలిపారు.

## గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి

**కేసముద్రం మార్చి 20 (నినాదం న్యూస్):** గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా



పండాలని బొడ్రాయి 12వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి అన్నారు. కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి గ్రామంలో బుధవారం గ్రామదేవత బొడ్రాయి 12వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామ ప్రజలందరూ బొడ్రాయికి బిందెలతో నీళ్లు తెచ్చి ఆరబోశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బొడ్రాయి నిర్వహణకు సహకరించిన దాత, బీఆర్ఎస్ నాయకులు రావుల రవిచందర్‌రెడ్డి మాట్లాడారు. ప్రజల సంక్షేమమే తమ ధ్యేయమన్నారు. గ్రామ ప్రజలందరూ ఐకమత్యంతో కలిసి మెలసి ఉండాలని సూచించారు.

## మిగిలి ఉన్న సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి



**సిర్పూర్, మార్చి 20(నినాదం న్యూస్):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6,7,8,9 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల ప్రిన్సిపాల్ ఉటూరి శ్రీనాథ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. ఈ నెల 23 దరఖాస్తు చేయటానికి చివరి తేదీ కావున త్వరగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## పార్లమెంటు ఎన్నికల సామాగ్రి పంపిణీ



**నల్గొండ బ్యూరో, మార్చి 20(నినాదం న్యూస్)** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ మరియు రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన దేవరకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేయనున్న డిఆర్సి మరియు రిసెప్షన్ కేంద్రాన్ని బుధవారం ఆమె తనిఖీ చేశారు.ఈ కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్ భద్రత, వాహనాల పార్కింగ్ సామర్థ్యం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక కొండ భీమనపల్లి పరిధిలో ఉన్న అవుట్ డోర్ స్టేడియాన్ని సైతం ఆమె పరిశీలించారు. డిండి రోడ్ లో ఉన్న గిరిజన మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ క్యాంపస్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడమే కాక, హాస్టల్ లో సౌకర్యాలు, లైబ్రరీ ,వంటశాల తదితర వాటిని తనిఖీ చేశారు. హాస్టల్ క్యాంపస్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, తహసిల్దార్ సంతోష్ కిరణ్, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక





దరావత్ అజంత

**కేసముద్రం మార్చి 20 (నినాదం న్యూస్)** జాతీయస్థాయి జూనియర్స్ బేస్ బాల్ పోటీలకు కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థినులు ఎంపికైనట్లు బేస్ బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్ రావు తెలిపారు. ఇటీవల కరీంనగర్ లో జరిగిన సెలక్షన్ ట్రైల్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన కల్వల మోడల్ స్కూల్ విద్యార్థినులు ధరావత్ అజంత, బానోతు శ్రావణి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు వీరు ఈనెల 21 నుంచి పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పుప్పాల సంజీవరావు, సెక్రటరీ సమ్మెట ప్రేమ్ కుమార్, బేస్ బాల్ అసోసియేషన్ బాధ్యులు ఆవారి శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ పద్మావతి, కల్వల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టీబీ రూపాస్, పాఠశాల పీఈటీ లలిత తదితరులు అభినందించారు.

# బిజెపి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలి..

● డాక్టర్ విజయ చందర్ రెడ్డి..

**పరకాల మార్చి 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ గెలుపు కొరకు సమాయత్తం కావాలి. అనిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. బుధవారం దామెర మండలం కేంద్రం లో మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో మండలం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల తయారీ, సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గెలుపు కొరకు నాయకులు కార్యకర్తలు పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ హవా వుందని, తిరిగి కేంద్రంలో తప్పకుండా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, ప్రధాన కార్యదర్శులు గన్ను సతీష్, వేల్పుల రాజకుమార్, పిఏసిఎస్ డైరెక్టర్ పోగడాల మధుకర్, సిలువేరు చంద్ర కిరణ్, దంసాని శ్రీనివాసరెడ్డి, సమ్మి రెడ్డి, ఎక్కాలదేవి రమేష్, రాజశేఖర్, రాజు, గండు పరుశురాం, పెంట రమేష్, ఇదినూరి రాకేష్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.





# గుండెపోటుతో మరణించిన టీడీపీ సీనియర్ నాయకుడు

**కేసముద్రం మార్చి 20 (నినాదం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల పార్టీ మాజీ అధ్యక్షులు, ఎస్సీ సెల్ పార్లమెంట్ కార్యదర్శి దివంగత బెజ్జం వెంకన్న పార్థీవదేహానికి ఈ రోజ కేసముద్రం విలేజ్ లో టిడిపి జెండా కప్పి ఘనంగా నివాళులు హర్పించిన కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు మహబూబాబాద్ మరియు పిల్లి సుధాకర్ మహానాడు రాష్ట్ర అధ్యక్షులు - ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అంటె ప్రాణంగా భావించె బెజ్జం వెంకన్న ఈ రోజ మన మధ్యలో లెకపోవటం చాలా బాదకరంగా ఉందని, ఒక క్రమశిక్షణ గల కార్యకర్తను మనం కోల్పోయామని తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లెకున్న పార్టీ నే నమ్ముకున్న తనకు మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కి తెలిపి పార్టీ నుండి ఆ కుటుంభానికి ఆర్దికసాయం అందె విదంగా కృషిచెస్తాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.ఎల్లయ్య ఎస్సీ సెల్ పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, మాజీ టిడిపి నాయకులు సట్ల నర్సయ్య,ప్రసాద్ లు తదితరులు పాల్గొన్నారు

# కేసముద్రం మండల సమస్యలు పరిష్కరించాలని వినతి



**కేసముద్రం, మార్చ్20, (నినాదం న్యూస్)** కేసముద్రం మండలం అభివృద్ధి కొరకు వివిధ పథకాల క్రింద నిధుల మంజూరీ కొరకు కేసముద్రం మండల వివిధ పార్టీ. (బి ఆర్ ఎస్) సిపిఎం సిపిఐ బిజెపి) లకు చెందిన నాయకులు, వేం నరేందర్ రెడ్డి కి అత్యంత సన్నిహితులైన వారు ఈ ప్రాంత వాసియై అత్యంత ఉన్నత పదవిలో ఉన్నందులకు తామంతా ఎంతో గర్విస్తున్నాము అని ఎల్లప్పుడూ వేం అభివృద్ధిని కాంక్షించే వారుగా కేసముద్రం ప్రాంత అభివృద్ధికి వివిధ పార్టీల నాయకులు వార్కి పలు అభివృద్ధి పనులకు విన్నపాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నుండి సిపియం నుండి మార్తినేని పాపారావు ,సిపిఐనుండి చొప్పరి శేఖర్, బిజెపి మండల అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిదరాల వసంతరావు, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు గుగులోతు వీరు నాయక్ , మాజీ టౌన్ అధ్యక్షుడు ముత్యాల శివకుమార్ పాల్గొన్నారు

### మృతుడికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు...



**పరకాల మార్చి 20 (నినాదం న్యూస్)** :నడికూడ మండల కేంద్రానికి చెందిన మొర్రి ఐలయ్య (75) అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించడం జరిగింది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల నాయకుల ఆధ్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏండిగ రాజేశ్వరరావు,గ్రామ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి యుగంధర్, నాయకులు దుప్పటి ఐలయ్య, మొర్రి శ్రీనివాస్, మేకల రవి, బుడిమె కోటి, చంద్ర సేనం, బొమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు

● బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

● హన్మకొండ పరిధిలో భవన నిర్మాణ,నీటి సరఫరా తీరుపై క్షేత్రస్థాయి పరిశీలన



**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 (నినాదం న్యూస్)** నిబంధనల మేరకే భవన నిర్మాణ అనుమతులు ఇవ్వడం జరుగుతుందని, బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.క్షేత్ర స్థాయి పర్యటన లో భాగంగా బుధవారం హన్మకొండ పరిధి లోని బాలసముద్రం,నక్కల గుట్ట,సర్క్యూట్ రోడ్,శాంతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి భవన నిర్మాణ అనుమతులు,నీటి సరఫరా విధానం,పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బాలసముద్రం ప్రాంతం లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణానికి టీ ఎస్ బి పాస్ ద్వారా దరఖాస్తు చేసుకున్న నేపథ్యం లో క్షేత్ర స్థాయి లో పరిశించి డాక్యుమెంట్స్ ను పరిశీలించి దరఖాస్తు తీరు ను టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.నక్కల గుట్ట రెడ్ బస్ క్యాంటీన్ ప్రాంతం లో నిర్మాణ అనుమతుల కోసం సమర్పించిన నక్ష (ప్లాన్) పరిశీలించి నిబంధనల ప్రకారం దరఖాస్తు చేశారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.నక్కల గుట్ట ప్రధాన రహదారి ప్రాంతం లోని చెన్నై షాపింగ్ మాల్ ప్రాంతం లో నూతనం గా నిర్మిస్తున్న షాపింగ్ మాల్ కు ఎన్ ఓ సి అనుమతుల నిమిత్తం పరిశీలన చేసిన కమీషనర్ నిబంధనల మేరకు సెట్ బ్యాక్ తో పాటు సూచించిన కొలతలు తీసుకొని నిర్ధారణ జరిపించారు. బాల సముద్రం ప్రాంతంలో కొనసాగుతున్న పన్ను వసూళ్ల విధానాన్ని పరిశీలించి ఆన్ లైన్ ద్వారా బిల్లుల చెల్లింపు విధానాన్ని పరిశీలించారు.హన్మకొండ సర్క్యూట్ రోడ్ లో భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు స్వీకరించిన తరుణం లో కమీషనర్ పరిశీలన చేశారు. నీటి సరఫరా తీరు పరిశీలన లో భాగంగా శాంతి నగర్ లో క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి స్థానికుల తో మాట్లాడిన కమీషనర్ నీటి సరఫరా సరిగా జరుగుతుందా..? ఎంత సేపు నల్లా నీరు వస్తుంది..? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు నీటి క్లోరినేషన్ విధానాన్ని సరఫరా అవుతున్న నీటిని తీసుకొని ప్రయోగాత్మకంగా చేసి కమీషనర్ కు చూపించారు. ఇదే ప్రాంతంలో స్థానికులు ఫిర్యాదు చేస్తూ డ్రైనేజీ లు శుభ్రం చేయడం లేదని తెలుపగా స్పందించిన కమీషనర్ వెంటనే డ్రైనేజీ శుభ్రం చేయించాలని ముఖ్య ఆరోగ్యాధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈ ఈ రాజయ్య, డి ఈ సంతోష్, ఆర్ ఓ సుదర్శన్, టి పి ఓ లు సుష్మ బషీర్, ఏ ఈ లు మేనక, విజయ లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ లు గోల్కొండ శ్రీను, అనిల్, ఆర్ ఐ రజని, తదితరులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలను తొలగించాలి

● ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు



**దోర్నకల్ మార్చ్ 20(నినాదం న్యూస్ )** మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ కు మరిపెడ గ్రామస్తులు జాతీయ రహదారి పక్కనే ఉన్న ఇటుక బట్టీలను తీసివేయాలని వినతి పత్రాన్ని అందజేశారు.మరిపెడ పట్టణ శివారులో 365 జాతీయ రహదారి పక్కన పచ్చని పంట పొలాల నడుమ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపార ఆపేక్షతో స్థానికేతరుల వ్యవసాయ క్షేత్రాలను లీజుకు తీసుకొని అక్రమంగా ఇటుకల తయారీ బట్టీలను నిర్వహించుచున్నారు.గడచిన దశాబ్దకాలంగా సదరు నిర్వాహకులు తొలుత ఒకటి రెండు బట్టీలతో ప్రారంభించిన వారి వ్యాపారము ప్రస్తుతం పదుల సంఖ్యలో ఏక కాలంలో తయారు చేసి వరిపొట్టు,కలప వినియోగించి బట్టీలను కాల్చుచున్నారు.దీంతో రహదారిపై పొగ,బూడిద కమ్ముకొని వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.ఇటీవలి కాలంలో పలువురు ద్విచక్ర వాహనదారులు వాహనం నడుపుకుంటు కళ్ళు మండటంతో అకస్మాత్తుగా ఎదురుగా వస్తున్న భారీ వాహనాలకు ఢీకొట్టి తీవ్ర గాయాలపాలై అంగవైకల్యం చెంది ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించుకున్నారు. పలుమార్లు స్థానిక అధికారులకు ఇట్టి విషయం విన్నవించుకున్నా రాజకీయ ఒత్తిడులతో సదరు బట్టీల నిర్వహణ కొనసాగుతూనే ఉంది.ఆటోలు పల్టీలు కొట్టిన సంఘటనలు కోకొల్లలు.దయామయులైన తమరు ఇట్టి విషయముపై సమగ్ర విచారణ నిర్వహించి పర్యావరణ కాలుష్యానికి, రహదారి ప్రమాదాలకు కారణమవుతూ అక్రమంగా కొనసాగుతున్న ఇటుకబట్టీల తయారీ కేంద్రాలను తొలగించేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ఉద్యోగ ఉపాధి అవకాశాలకై భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

- 23న భగత్ సింగ్ 93వ వర్ధంతి సభలను విస్తృతంగా జరుపుదాం
- ఎన్ వి రాకేష్ పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి



**పాలేరు మార్చి 20(నినాదం న్యూస్):** 23 ఏళ్ళ వయసులో దేశం కోసం నిండు ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా విద్యా కాషాయీ కరణకు వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలకై విద్యార్థి, యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా జరపాలని పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి రాకేష్ పిలుపునిచ్చారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం కామ్రేడ్ రాయల వెంకట్ నారాయణ భవనంలో జరిగిన పిడిఎస్‌యు,పివైఎల్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రలో ఉపాధి లేక యువత నిరుద్యోగంతో అల్లాడిపోతుంటే ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్న ప్రభుత్వ సంస్థలు అన్ని అమ్ముకుంటు నిరుద్యోగులను రోడ్డు మీదకులాగి దేశభక్తి ముసుగు, ఉగ్రవాదం బూచి అనే ట్యాగ్ లు మేడలో వేసి విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్ల కాలంలో దేశం అభివృద్ధి చేయకపోగా ఒక వైపు రైతంగా నల్ల చట్టాలు చేసి బడాపారిశ్రామిక, కార్పొరేట్, గుత్త పెట్టుబడి దారులకు దేశాన్ని అమ్ముతు ప్రజనాడిని దారి మల్లించేందుకు మత విద్వేషలు రెచ్చగొట్టే సిఎఎ, ఎన్ఆర్‌సి చట్టాలను తీసుకొస్తున్నారు వీటికి వ్యతిరేకం గా, నూతన జాతీయ విద్యా విధానం -2020 రద్దుకై , పౌరసత్వం సవరణ బిల్లుకు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కై హిందూ పాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడాలని మార్చి 23న భగత్ సింగ్ వర్ధంతి సభలను విస్తృతంగా గ్రామ గ్రామాన వాడవాడనా జరపాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కుసుమోహన్ రెడ్డి డివిజన్ కార్యదర్శి మామిడాల వెంకటేష్ డివిజన్ నాయకులు పరికపల్లి మధు తోకల సంపత్, మాలాది ఉపేందర్ రావు, గుడిచుట్టు రాజేష్ పి డి ఎస్ యు ,పి వై ఎల్ నాయకులు రేపాకుల శ్రీకాంత్, ధనియాకుల కార్తీక్, గుర్రం శేఖర్, తాళ్లపల్లి నర్సయ్య, గోకినపల్లి బోస్, పరికపల్లి సురేష్,దొంతగాని మహేష్, రామిండ్ల గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొక్కిరేణిలో ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ







**మునగాల మార్చి 20 (నినాదం న్యూస్):** మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి మరియు శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్ల ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవము బుధవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. వేద మంత్రాల నడుమ ప్రతిష్ఠాపనా కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది. దీనికి ముందు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు,వేద పండితులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి మార్చి 20(నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కొప్పూరు గ్రామంలో గ్రామ స్థాయి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొప్పూరు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కొమ్ముల రవీందర్, ఉపాధ్యక్షుడిగా మంద రాజు, ప్రధాన కార్యదర్శిగా గడిపి రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా మండలంలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్‌సంఘం రాష్ట్రఅధికార ప్రతినిధి తూముల సదానందం, ప్రజాసంఘాల నాయకులు డ్యాగల సారయ్య, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపల్లి రమేష్, తాళ్లపల్లి అశోక్,సుంచు సతీష్,కొమ్ముల రవీందర్, ఎర్ర మొగిలి, కొమ్ముల కుమారస్వామి, తూముల రాజమౌళి, కొమ్మల రాజేందర్, అంబాలచక్రపాణి, గడిపి బిక్షపతి, రేణికుంట్ల ప్రసాద్, తాడూరి చిరంజీవి,సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బేడా బుడగ జంగం పెద్ద గుసయ్య విగ్రహానికి గోసాంగి కులస్థులకు ఎలాంటి సంబంధం లేదు



**ఆర్మూర్, మార్చ్ 20 (నినాదం న్యూస్):** ఆర్మూర్,ఆలూరు మండల కేంద్రంలో ఇటీవల ఏర్పాటు చేసిన పెద్ద గుసయ్యా స్వామి విగ్రహానికి గోసంగి కులానికి ఎలాంటి సంబంధం లేదని బుధవారం ఆర్మూర్ ఆర్డిఓ బూరుగు రాజా గౌడ్, కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా గోసంగి సంగం అధ్యక్షులు మల్లెల సాయి చెంద్ మాట్లాడుతూ పెద్ద గుసయ్య స్వామి బుడగ జంగల కులం ఆరాధ్య దైవం అని బుడగ జంగల కులానికి చెందిన వారు మా గోసంగి కుల ధ్రువీకరణ పత్రం తీసుకొని మా హక్కులను కాలరాస్తున్నారని కలెక్టర్, నిజానిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి నిజమైన గోసంగిలను గుర్తించి న్యాయం చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఆర్మూర్ నియోజకవర్గ లో ని చెపుర్ గ్రామానికి ఆమ్లెట్ గ్రామమైన హరిపూర్ గ్రామం లో మాత్రమే గోసంగి కులస్థులు ఉన్నారని మిగతా వారు గోసంగి లము అని చెప్పుకుంటున్నరాని వారు వాపోయారు బుడగ జంగం కులస్థులని ఈ విషయం ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు గమనించాలని. వారు కోరారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గంగ నర్సయ్య, ప్రధాన కార్యదర్శి సాయన్న, ఉపాధ్యక్షులు మోహన్, బాలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్, కోశాధికారి ధర్మపురి, సలహాదారు లుకార్యదర్శిలు రామస్వామి. అంకమల్ల శంకర్. వెంకటేష్. గంగాధర్, నడిపినర్సయ్య, కనకయ్య. మల్లేష్ శ్రీను,నాగరాజు, దేవయ్య, శంకర్, ప్రభాకర్, శేషి, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు నుండిలో రోడ్డు మీద పడిన మహిళ.. తీవ్ర గాయాలు



**పాలేరు మార్చి 20(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలం కేంద్రంలో నేలకొండపల్లి గ్రామానికి చెందిన కందరబోయిన రమాదేవి వయసు( 38) ఈరోజు ఉదయం 10 గంటల సమయంలో కోదాడ నుండి ఖమ్మం, ఎ పి 20 జెడ్ 0084, ఆర్ టి సి, బస్సు లో వెళ్తుండగా నేలకొండపల్లి లోని చెరువు కట్ట మూల మలుపు వద్దకు రాగానే బస్సు లో తొక్కిసలాట వలన డోర్ దగ్గర నుండి క్రింద పడిపోయింది. ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో సోమ్మసిల్లి పడి పోయింది అటుగా వెళ్ళుతున్న నేలకొండపల్లి మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు హాస్పిటల్ కి తరలించారు.

# సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి

**బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**



**భీమదేవరపల్లి మార్చి 20 (నినాదం న్యూస్):** నలుగురి ఆకలి తీర్చే రైతన్న ఇప్పుడు దిగాలు పడ్డాడు. సాగునీరు అందక పంటలను కాపాడుకోలేక విలవిలలాడుతున్నాడు. వేసవి ఆరంభం కాకముందే వాగులు, బావులు, బోర్లు ఎండిపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. భీమదేవ రపల్లి మండలంలో సుమారు వందల ఎకరాల్లో రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. మండలంలోని భీమదేవరపల్లి, వంగర, రత్నగిరి, గాంధీనగర్, మాణిక్య పూర్, వీర్ల గడ్డ తండా, మల్లారం, కొత్తపల్లి, ముల్కనూర్ గ్రామాల్లో తీవ్రత ఎక్కువగా కనిపిస్తుంది. వాగుల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండడం, వర్షాభావ పరిస్థితులు, బోర్లు, వాగులలో నీరు లేకపోవడంతోనే పంటలు ఎండిపోయాయని రైతులు వెల్లడిస్తున్నారు. బుధవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తదితర గ్రామాల్లో పర్యటించి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతులకు సాగునీరు అందించి వారిని ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో గౌరవెల్లి ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగడంతో రైతులకు సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు తో రాష్ట్ర రైతాంగానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉందని అన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలఇన్చార్జ్ లాల సందీప్, సీనియర్ నాయకులు దొంగల కొమరయ్య, ప్రధాన కార్యదర్శి గుండెల్లి సదానందం, శ్రీ రామోజీ శ్రీనివాస్, మొలుగు సంపత్, వేముల ప్రసాద్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన

# తుంబూరు దయాకర్ రెడ్డి



**పాలేరు మార్చి 20(నినాదం న్యూస్):** నాయుడుపేట యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలేరు నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బుధవారం ప్రారంభించారు. నాయుడుపేట మైదానంలో జరుగుతున్న ఈ పోటీలను నాయుడుపేట యూత్ బాధ్యులు జి.సాయి, పి.సాయి, ఏసు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాం లో గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభ వెలికితీయడం జరుగుతోందని హామీ ఇచ్చారు. ఇందుకోసం మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి నాయక్, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, అజ్మీరా కిశోర్ నాయక్, ఏనుగు వెంకట్ రెడ్డి, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, మద్ది వీరా రెడ్డి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం, గునిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న ఆలయంలో

# ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి మార్చి 20 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇంటర్మీడియట్ మూల్యాంకన క్యాంప్ ఆఫీసర్ జనరల్ 1 శ్రీధర్ల ధర్మేందర్ సతీసమేతంగా కొత్తకొండ వీరభద్ర స్వామిని సతి సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంటయ్యపల్లె మాజీ సర్పంచ్ గుంటి ఓదెలు,ఎ కె వి అర్ కళాశాల అధ్యాపకులు శ్రీదర్ల కుమార స్వామి వున్నారు.

## గురుకుల పాఠశాల ఖాళీల భర్తీకై

# దరఖాస్తులు చేసుకోండి!

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి( నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024 నుండి 2025 విద్యా సంవత్సరం గాను 6 7 8 9 తరగతిలో ఖాళీల భర్తీకై ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉటూరి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 23 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అకరి తేదీ అని తెలిపారు.

## 2 గంటల వ్యవధిలోనే

## ఆచూకీ కనిపెట్టిన వన్ టౌన్ పోలీసులు



**కరీంనగర్, మార్చి 20(నినాదం న్యూస్ ):** కరీంనగర్ పాత బజార్ చెందిన మందపల్లి దేవయ్య 55 అనే వ్యక్తి బుధవారం నాడు ఉదయం 10 గంటల సమయంలో భార్యతో గొడవపడి ఆత్మహత్యకు పాల్పడతానని ఇంట్లో నుండి వెళ్లిపోయాడని తన కూతురైన మందపల్లి రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్రమత్తమైన కరీంనగర్ వన్ టౌన్ పోలీసులు వెంటనే ఎస్సై రవి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందంగా ఏర్పడి అందుబాటులో వున్న టెక్నాలజీ సహాయంతో కేవలం రెండు గంటల వ్యవధిలో 12 గంటలకే దేవయ్య పద్మనగర్ శివారులో ఉన్నట్లు కనిపెట్టి, వెంటనే అక్కడికి చేరుకొని అతన్ని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ నిర్వహించి క్షేమంగా తన కూతురుకి అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ సరిలాల్ తెలిపారు. దేవయ్యకు ఎటువంటి హాని జరగకుండా గుర్తించి కాపాడటంలో కృషి చేసిన ఎస్సై రవి , సిబ్బందిని సర్వర్ లను ఇన్స్పెక్టర్ సరిలాల్ అభినందించారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన

# సీపీ అభిషేక్ మొహంతి



**కరీంనగర్, మార్చి 20(నినాదం న్యూస్ ):** కరీంనగర్ కమీషనరేట్ రూరల్ డివిజన్ లో గల ఎల్.ఎం.డి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్లో పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకున్నారు . త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. రానున్న లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. పోలీస్ అధికారులంతా నిజాయితీగా , నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించా లని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు. రౌడీ షీటర్లు , హిస్టరీ షీటర్లతో పాటుగా గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవల ఆధారంగా బాధ్యులను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే బైండోవర్ కాబడి గడువు ముగిసిన వారిని తిరిగి బైండ్ ఓవర్ చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత పోస్టులు పెట్టేవారిని సైతం గుర్తించి వారిని కూడా బైండ్ ఓవర్ చేయాలన్నారు. స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. అధికారులంతా సమిష్టిగా పనిచేసి ఎన్నికలు ప్రశాంతగా ముగిసేలా కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమం లో తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ స్వామి , ఎల్ ఎం డి ఎస్సై చేరాలు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ...



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్):** హుజురాబాద్ మండలం తుమ్మలపల్లి గ్రామనికి చెందిన దక్షిణామూర్తి వ్యాపార నిమిత్తం హుజురాబాద్ వచ్చి తన సొంత గ్రామమైన తుమ్మ పెల్లికి బైక్ పై వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ పై క్రిందపడి తలకు తీవ్ర గాయాలు కావడంతోరోడ్డుమీదనే పడి ఉన్నాడు.అదే దారిలో సింగపూర్ తన నివాసంనుండి హుజురాబాద్ కి వస్తున్న హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ రోడ్డు ప్రమాదంలో గాయపడి దక్షిణామూర్తిని చూసి హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాడు. అనంతరం హుజరాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులకు ఫోన్ చేసి గాయపడిన దక్షిణామూర్తిని ఆస్పత్రికి పంపిస్తున్నామని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గాయపడ్డ వ్యక్తిని దగ్గర ఉండి కాపాడడమే కాకుండా తనకు హాస్పిటల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్న ప్రణవ్ బాబు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రెండు నెలల్లో నీరందివ్వాలి

● జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 20 నినాదం న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం స్టేజ్ 2 పంప్ హౌస్ మరమ్మత్తు పనులను రెండు నెలల్లో పూర్తిచేసి వానాకాలం పంటకు సాగునీరు అందివ్వాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం కాటారం మండలం, గారేపల్లి వద్ద రెండవ దశ పంప్ హౌస్ వద్ద బీరసాగర్ వద్ద నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మందిరం, ఎర్ర చెరువులకు సాగు నీరు అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రెండు నెలల కాలంలో పంప్ హౌస్ వద్ద గోదావరి నుండి పంప్ హౌస్ అప్రోచ్ కెనాల్, పంప్ హౌస్ మోటార్లు మరమ్మత్తులు పూర్తి చేయాలని తెలిపారు. మందిరం, ఎర్ర చెరువు నీటి సామర్థ్యాన్ని పెంచుటకు చేపట్టాల్సిన చర్యలపై ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రెండవ పంప్ హౌస్ వద్ద నిర్మిస్తున్న విద్యుత్ ఉప కేంద్రం పనులు వేగవంతం చేయాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఉప కేంద్రం నిర్మాణంలో పనులు జాప్యం కావొద్దని, పనులు నిరంతరాయంగా జరగాలని తెలిపారు. అలాగే పెండింగ్ ఉన్న భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. గోదావరి తీర ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ఈ పనుల వల్ల 45 ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు ద్వారా 13 చెరువులకు నీరు సరఫరా జరుగుతుందని, తద్వారా పంటలకు నీటి ఇబ్బందులు లేకుండా సమృద్ధిగా నీటి సరఫరా జరుగు తుందన్నారు. అప్రోచ్ కెనాల్ పంప్ హౌస్ మరమ్మత్తు పనులను పూర్తి చేసి ఎర్ర చెరువు , మందిరం చెరువు, కొత్తచెరువు, గారేపల్లి చెరువులను గోదావరి నీటితో నింపాలన్నారు. పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు, కాలువల నిర్మాణానికి కావలసిన భూ సేకరణ ప్రక్రియకు, అలాగే అవసరమైన నిధులు మంజూరుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం రెవిన్యూ ఇరిగేషన్ అధికారులతో కలిసి కాటారం మండలంలోని చింతల చెరువు, కొత్త చెరువు, మందిరం చెరువు, ఎర్ర చెరువులను, మహాదేవ పూర్ వద్ద ఆగిపోయిన పైపు లైను పనులను పరిశీలించారు. భూగర్భం నుండి పైపు లైన్లు వేస్తున్నందున రక్షణగా హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మంగీలాల్, తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ డిఈలు ఉపేందర్, సూర్య, పరశు రాం, ఏఈలు విజయ కుమార్, వెంకన్న, తిరుపతి, ఎం.ఈ.ఐ.ఎల్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఇంటిలిజెన్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 (నినాదం న్యూస్)**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశాన్ని బుధవారం నిర్వహించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. ఈ సమావేశంలో గత నాలుగు నెలలుగా స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల వివరాలు, బ్యాంకుల ద్వారా జరిగిన నగదు లావాదేవీలు, ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలను సంబంధిత శాఖలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అడిగి తెలుసుకున్నారు. దీని ప్రకారంగా సమావేశ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలియజేస్తామన్నారు. సాధారణంగా మద్యం దుకాణాలకు ఎంత మద్యం కేటాయించబడుతుంది, ఈ ఎన్నికల సమయంలో ఎంత తీసుకుంటున్నారనే వివరాలను డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ దృష్టికి తీసుకురావాలని అన్నారు. అనుమానాస్పద నగదు లావాదేవీలపై నిఘా పెట్టాలని, ఏక మొత్తంగా జరిగిన ఫోన్ పే,గూగుల్ పే ఖాతాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై వి గణేష్, ట్రైనీ ఐపిఎస్ శుభం నాగారలే, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేష్, నారాయణ, డీఆర్డీవో నాగ పద్మజ, జిల్లా ఖజానా శాఖ డిడి రాజు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీనివాస్, హనుమకొండ, కాజీపేట, పరకాల ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్, కిషోర్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా నూతన కమిటీ

ప్రకటించిన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజ్

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 (నినాదం న్యూస్)**





ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి జక్కు రాజు అధ్యక్షతన బాలసముద్రం హనుమకొండలోని ఏఐటీయూసీ కార్యాలయంలో సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్ బాలరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసు రత్నం హాజరైనారు. ఈ సమావేశంలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఏఐటియుసి హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షుడు గా వేల్పుల సారంగపాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ధర్మాల రాంమూర్తి, ఉపాధ్యక్షులుగా ఆదరి రమేష్, మాలోతు శంకర్ నాయక్, కర్రే లక్ష్మణ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, సహాయ కార్యదర్శిగా రామ రాజేష్ ఖన్నా, నేదునూరి రాజమౌళి,గుంటి రాజేందర్,గడ్డం లలిత, కవ్వం పల్లి కిషన్, లంకదాసరి అశోక్, కార్యవర్గం 35 మంది తో కౌన్సిల్ తో కూడిన కమిటీని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని, అదేవిధంగా మతోన్మాద రాజకీయాలు చేస్తూ ఐక్యంగా ఉన్న కార్మిక వర్గాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర చేస్తుందని, ఈ దేశంలోని ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తులకు ద్వారా దార దత్తం చేస్తూ పెట్టుబడిదారులకు, సామ్రాజ్యవాదులకు, అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అదేవిధంగా రాష్ట్రాల్లో ఉన్న కార్మిక వర్గం హక్కులన్నీ హరిస్తూ, రాష్ట్రాలకు రావలసిన వాటాలన్నీ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల 44 కోడ్లను, నాలుగు కోడ్లగా విభజన చేసి కార్మిక హక్కులు అడగకుండా వారి శ్రమ దోపిడీ చేసుకునే విధంగా యజమానులకు అనుకూలంగా వరిస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని మార్చి, మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకురావాలని ఆరాటపడుతున్నారని, అందుకోసమే కార్మిక వర్గం ఈసారి ఎన్నికలలో బిజెపిని అధికారంలోకి రాకుండా కార్మిక వర్గం పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ గవర్నర్ సిపి రాధాకృష్ణ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి సురేఖ

**వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 (నినాదం న్యూస్)**

రాజ్ భవన్ లో బుధవారం నిర్వహించిన తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై పదవీ బాధ్యతలు చెపట్టిన గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కి మంత్రి సురేఖ శు భాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపట్టిన సంక్షేమ యజ్ఞానికి సంపూర్ణ సహకారం అందించాలని గవర్నర్ ని కోరారు.

## కమనీయం లక్ష్మీనరసింహుడి కళ్యాణం





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 20 నినాదం న్యూస్**

భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా పేరుగాంచిన లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం బుధవారం కనుల పండుగగా జరిగింది. రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏటా ఫాల్గుణమాసంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఇందులో భాగంగా బుధవారం ఉదయం పూజారులు ప్రత్యేక పూజలతో స్వామివారికి ధ్వజారోహణం, గరుడముద్దను నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అశ్వవాహనంపై పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక అలంకరణతో స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకి సేవలో ఆలయ ఆవరణంలోని కళ్యాణ మండపానికి తీసుకువచ్చారు. అనంతరం ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్దిన మండపంలో స్వామివారి కల్యాణాన్ని పండితులు మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా జరిపించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్, ఆలయ అర్చకులు బుచ్చమ్మ ఆచార్యులు, శ్రీ నారాచార్యులు ధర్మకర్తలు, నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.